

శీలావీర్రాజు

క్కిటికీ దగ్గర కూచుని ప్రయాణంచేయడం నాకు చాలా సరదా. అలాగ సీటు దొరికితే ఎంత దూరపు ప్రయాణమైనా బోర్ అనిపించదు. గిరగిరా తిరిగి పోయే చెట్లనీ గట్లనీ మధ్యమధ్యన ఆసక్తిగా చూస్తూ మరో ధ్యాసలేకుండా ప్రయాణం చేసెయ్యగలను. కిటికీలోంచి చూస్తే మరీ అందంగా కవిపిస్తుంది ప్రకృతి. ఎవరి హృదయపు లోతుల్లోకో తొంగిచూస్తున్నప్పుడు మరింత సన్నిహితంగా వెళ్ళినట్టు. ప్రకృతి కూడా అలా చూస్తుంటే మరింత దగ్గరైనట్టుంటుంది. మాట్లాడుతూనే మనిషి అంతర్యాన్ని చదవడం నాకు యిష్టం. చూస్తూనే ప్రకృతిలో లోపలి సౌందర్యాన్ని గురించి ఆలోచించడం కూడా అంత యిష్టం. అలా చూస్తున్నప్పుడు తరచుగా నాకు కవులు ప్రకృతినిగురించి చేసిన ఉపమానం గుర్తొస్తుంది. స్త్రీతో ప్రకృతిని పోల్చడంవల్ల స్త్రీహృదయం ఎలా అర్థంకాక రహస్యంగా ఉండిపోయి ఆ రహస్యాన్ని విప్పాలన్న ఆసక్తి కలుగుతుందో. అలా ప్రకృతిని చూసినా. అందుకే నాకు కిటికీ పక్కసీటంటే అంతయిష్టం.

కాని నా కిటికీపక్క సీటు మరొకాయన ఆక్రమించుకున్నాడు. బందరునుంచి బస్సులో వస్తున్నాను. పగటిపూట ప్రయాణం. బెజవాడలో కాఫీ తాగొచ్చేసరికి నా సీటుమీద మరోఆయన చాలా హుందాగా ఠీవిగా కూచుని ఏదో పుస్తకం చదువుకొంటున్నాడు. రెండు మూడునిమిషాలు అతనిపక్కనే నుంచున్నాను. ఇటు చూస్తాడేమోనని, ఇటు చూస్తే సీటు గురించి చెప్దా మనుకున్నాను ఎంతకీ చూడకపోతే నేనే పలకరించాను.

"మేస్టారూ! మీరు యిలా జరుగుతారా?"

"ఏం!" అన్నట్టు చూశాడాయన. అతనిముఖంలో చిరాకు, ఆశ్చర్యం పడుగుపేకల్లా అల్లుకున్నాయి.

"ఆ సీట్లో నేను కూచున్నానండి! కాఫీ తాగొద్దామని దిగాను" అన్నాను సాధ్యమైనంత నమ్రతతోనే.

చిరాకు ఆశ్చర్యంతో పాటు కోపం వచ్చిచేరి ముప్పేటల గొలుసైంది.

"అవతలకు వెళ్ళినవాళ్ళు సీట్లో ఏవైనా పెట్టుకొని వెళ్ళలేక పోయారా? ఇలా కూచున్న వాళ్ళను లేవగొట్టడం ఏం సభ్యత" అన్నాడాయన. అన్నాడే కాని అక్కడనుంచి జరగలేదు.

బైటికి వెళ్ళినప్పుడు సీట్లో న్యూస్ పేపరు పెట్టి మరీ వెళ్లాను. అది ఏమైందా అని చూస్తోంటే వెనకసీట్లో వున్నతని చేతిలో కనిపించింది.

"ఇక్కడ న్యూస్‌పేపరు పెట్టి వెళ్ళానండి! ఎవరో తీసి చదువుతున్నారు గాబోలు" అన్నాను.

అతను చిరాగ్గా ఓసారి నా ముఖంలోకి చూసి విసుక్కుంటూ యిటు జరిగాడు!

"ఛీ ఛీ. ఏం బస్సులో ఏమో. దీని కన్న రైలు ప్రయాణం సుఖం. వెళ్ళదలచుకున్నవాళ్ళకి క్లాసు కంపార్టుమెంటులైనా వుంటాయి. బస్సుల్లోనూ కొన్ని సీట్లు స్పెషల్‌గా వేసి వాటికి ఎక్కువ ఛార్జి వసూలు చేస్తే వీళ్ళ సొమ్మేంపోయిందో! తిరుగుతున్నవాళ్ళు దానిలో వెళ్ళేవాళ్ళుగా."

గొణుక్కుంటున్నట్టుగా అన్నా చుట్టు పక్కలవాళ్ళకు వినిపించినట్టుగానే వున్నాయి మాటలు.

నిజమే మనిషిని చూస్తోంటే బస్సుల్లో తిరిగేవాడిలా లేదు. భారీశరీరం సీటుగా అతను చేసుకున్న ముస్తాబు హోదా వెలగబెడుతున్నట్టు నిటారుగా బిగుసుకు పోయి కూర్చున్న తీరు, ఒళ్లంతా కదపకుండా ఒక్క మెడమాత్రమే తిప్పి అటూయిటూ చూసే అతని చూపుల్లోని ఠీవీ-చూస్తోంటే యిలా యిరుగ్గా అందరితోపాటు బస్సుల్లో ప్రయాణంచేసేవాడిలా అనిపించడంలేదు. ఏ కారులోనో విశాలంగా వెనకసీట్లోకూచుని ఠీవిగా వెనక్కు జారబడి నాజూగ్గా ఏ పుస్తకమో తీసి చదువుకుంటూ మధ్యమధ్య కిటికీలోంచి అవతలకి చూస్తూ కారుల్లో తిరిగేవాడిలా వున్నాడు.

ఈ నాడు దేశంలో సోషలిజం కనిపించకపోయినా బస్సుల్లో మాత్రం కనిపిస్తుంది. ఇలాటివాళ్ళు అర్జీలు పెట్టుకుని ఆ మాత్రం కూడా లేకుండా చేసేట్టు వున్నారు. దేశంలో పై తరగతి మధ్య కిందితరగతి అంటూ మూడువర్గాలున్నట్టే


## దీపావళి శుభాకాంక్షలు

పురాణం సీత వ్యాసాలు ఇల్లాలి ముచ్చట్లు

(మొదటి భాగం రెండవ ముద్రణ) రు. 5-00

(రెండవ భాగం) రు. 4-00

వెలువడ్డాయి.

పది రూపాయలు M. O. చేసిన వారికి శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి "అరు సారా కథలు" ఉచితం (పోస్టు ఖర్చులు అదనం).

వివరాలకు: విజయబుక్స్, మొగల్రాజపురం, విజయవాడ-2.

రైళ్ళలోనూ ఉన్నాయి. ఇటు ట్లో యీ హెచ్చుతగ్గులు తొలగిపోయేట్టు లేవు. ఫస్టుక్లాసులనీ సెకండుక్లాసులనీ బోగీలు తగిలించి ప్రయాణీకుల్ని వర్గాలుగా విడదీసే యీ బ్రిటిష్ పెట్టుబడిదారీ పాత సాంప్రదాయం తొలగిపోవాలి. అన్నీ ఒకే క్లాసులే వుంచి అవసరమైతే సగం రిజర్వేషన్ సీట్లు కేటాయిస్తే సరి. రైళ్ళల్లోనూ సోషలిజం వస్తుంది. ఇంత చిన్న రైల్లోనే సోషలిజం తేలేనప్పుడు యింత సువిశాలదేశంలో సోషలిజం తేగలరని అనుకోడం కల్ల.

ఆలోచనల్లోంచి తప్పుకొని కిటికీలోంచి అవతలకు చూస్తే గంగల్లాడుతూ కృష్ణ కనిపిస్తోంది. ఆలోచనల్లో గుర్తించనే లేదు. బస్సు అప్పుడే కదిలి పోయిందన్న మాట.

ఆగస్టునెల కృష్ణ పరవళ్ళు తొక్కుతూ పరుగెడుతోంది. కోపంతో ముఖమంతా జేవురించి ఆవేశంతో వూగిపోతూ చేతులు సాచి ఒళ్ళు విరుచుకుని దులుతోంది. దూరంగా సన్నబడిపోయిన ఒంటిరేఖ గీతలా సిరసంగా అవతల గట్టు గట్టు వెనక గుంపులు గుంపులుగా దాక్కొని సమయంచూసి తిరుగుబాటు లేవదీద్దామని ఎదురుచూస్తోన్న మేఘాలు. ఆ తిరుగుబాటును చూడాలన్న ఉత్సాహంతో బారులు బారులుగా ఆ వైపు ఎగిరివెళ్తోన్న పక్షులు —చూస్తుండగానే ఆ చిత్రం మారిపోయింది.

ఇళ్ళు, పొలాలు, కలుపుతీస్తోన్న బక్కచిక్కిన కూలీలు. గట్లమీద ఊపికే ఎదిగిపోయి అసహ్యంగా భయంగా ముళ్ళదొంకలు అక్కడక్కడ తిండికి మొహంవాచి ఆకలికి తట్టులేక పొలాల్లోకి జొరబడి మేస్తోన్న పశువులు ఈ బస్సుల్నీ యీ కార్లనీ యీ మోటారు సైకిళ్ళనీ ఎక్కే తాహతులేక కాళ్ళీడ్చుకుంటూ దూళి కొట్టుకుపోయి దారిపక్క ఒదిగొదిగి నడిచే సన్నకారు పల్లెజనం.

అంత్యావత మరోచిత్రం.

చిన్న పల్లె. పల్లెనిండా పూరిపాకలు-జాలిగా. బీదగా ఆ పాకలమధ్య ఏదో పన్నెండు పెంకుటిళ్లూ మేడలూ ఆవూరిని ఏలుతున్నట్టు-ఠీవిగా కోటగోడల్లా. పటిష్టంగా ఇరుకైన ఆవూరి వీధుల్లో మురికి కాలువలు పెంటకుప్పలూ రోడ్డుపక్క వచ్చేపోయే బస్సులధూళిని పీలుస్తూ-తమ జీవితాల అదే గొప్ప ఎంటర్‌టెయిన్‌మెంట్ సంబరపడిపోయే పిల్లలగుంపులు వొంటిమీద నిండుగా బట్టలేని ఆ పిల్లల అంటుకుపోయిన పొట్టలూ వాళ్ళని కనురుకొనే ఎముకల పెద్దల వొంగిపోయిన నడుములూ—దారి పొడుగునా ఎన్నెన్ని చిత్రాలో !

చూస్తూ చూస్తూ యిటు తిరిగాను. నా పక్కతను నా వైపే తదేకంగా చూస్తున్నాడు. దృష్టి మార్చుకుని మళ్ళీ కిటికీలోంచి అవతలకు చూస్తూ కూర్చున్నాను. కొద్దిసేపటి తర్వాత మళ్ళీ యిటు తిరిగితే అతని చూపులన్నీ నా మీదే వున్నాయి. పరిచయస్తుని చూపుల్లా కుతూహలంగా లేవు. "ఆ కిటికీని అంటిపెట్టుకుని ఏమిటలా చూస్తాడీయన" అన్నట్టు చిత్రంగా వున్నాయి. అందుకే ఆ నొసలు చిట్లింపు కుతూహలపు చూపులైతే కళ్ళు అలా కుంచించుకుపోవు. పెదాలు అలా బిగుసుకుపోవు.

నందిగామలో బస్సుఆగింది. డ్రైవర్ కాఫీ తాగొద్దామని ఆ పక్క హోటల్లోకి వెళ్ళాడు. ప్రయాణీకుల్లో అరడజను మంది కిందకు దిగారు. బస్సు ఎక్కువసేపే ఆగేట్టుంది నాక్కూడా కాస్సేపు బస్సు దిగి బయటిగాలిలో నుంచుందామని వుంది గాని నా పక్కాయన్ని తప్పుకోమని అడగాలి. తన్ని పలకరించడం నాకిష్టంలేక అక్కడే కూచుండిపోయాను బయటికి చూస్తూ. రోడ్డవతల హోటలు పక్కన ఏ నాడో మనం నిలువునా పాతేసిన రాచరికపు వ్యవస్థని తవ్వితీసి తెరమీదఆడించి డబ్బు చేసుకుందా మనుకునే జానపద బాక్సాఫీసు దోపిడీ నిర్మాతతాలూకు సినిమా వాల్‌పోస్టర్ వుంటే చూస్తున్నాను. ప్రజల అమాయకత్వాన్ని డబ్బుగా మార్చుకునే యీ దోపిడీకి కేరళలో పశ్చిమ బెంగాలులో యీ నాడు ఉద్వాసన జరిగింది. ఇక్కడి ప్రజలు కూడా అలా ఎప్పుడు తెలివి మీరుతారో మరి.

నా ఆలోచన తెగిపోయింది. పక్కన ఏవో కేకలు వినిపిస్తున్నాయి. ఇటు తిరిగి చూస్తే నా పక్కాయన ఓ ముష్టాడిమీద గొంతు చించుకొని అరుస్తున్నాడు.

"....చెప్తే నీక్కాదూ. ముందిక్కడ్నించి పో. అలాపోయి ఆ రోడ్డుమీద అడుక్కో. దర్టీ స్కౌండ్రల్ ఛీ ఛీ.... బస్సులోకికూడా ఎగబడ్డమే."

ఆ ముష్టి ముసలాడికి చెవుడో లేక యిలాటివాటికి అలవాటు పడిపోయాడో ఏమో అతనిమాటల్ని ఏమీ పట్టించుకోక బస్సులో మిగతావాళ్ళ దగ్గరికికూడా పోయి యాచించి రెండు మూడుచోట్ల యిచ్చిన పైసల్ని అందుకుని వాళ్ళకు దణ్ణాలుపెట్టి దిగిపోయాడు.

"ఛీ ఛీ.... అడుక్కు తినే వెధవలకి కూడా ఎంత నిర్లక్ష్యం, చెప్తే వినిపించుకోడమంటూ ఉందా.... ఒకటే ఎగపడడం ఈ దేశానికి వీళ్ళనించి ఎప్పటికి విముక్తి లభిస్తుందో. వీళ్ళతో వేగలేక ఛస్తున్నాం" అన్నాడాయన యిటు తిరిగిన, ముందు సీటు అతనితో.

ఆవ్యక్తి నిజమేనన్నట్టు తలతిప్పాడు. "ఎక్కడ చూసినా వీళ్ళేకదండీ. రోజు రోజుకీ పెరిగిపోతున్నారు. వాళ్ళోంచి కష్టపడి పనిచేయడంకన్నా యిదే లాభ

సాటి వృత్తిగా వుంది వీళ్ళకి. అందుకే యిలాగే ఎగపడుతున్నారు జనం.''

అసలు ప్రభుత్వమే అడుక్కుతినే ప్రభుత్వ మైనప్పుడు ప్రజలు ఐశ్వర్య వంతులు ఎలా అవుతారు? ఈ దేశంలో అడుక్కోవడమే లాభసాటి వృత్తి. ఈ దేశంలోనే కాదు. రోజంతా వొళ్లొంచి పనిచేసిన కూలీకి దొరికే రోజవారీ బత్తెం కన్నా అడుక్కుతినే వాడి రోజవారీ ఆర్జనకే ఆర్ధి లేదాలేని ఏ దేశంలోనైనా అడుక్కోవడమే లాభసాటి. అడుక్కునే వాళ్లు లేకుండా వుండాలంటే కూలీల రోజువారీ బత్తెం ఎక్కువ కావాలి. అది ఎక్కువయినప్పుడు దుర్బలురు అంగవికలురు తప్ప మిగిలిన ముష్టి వాళ్ళంతా కూలిపనికే ఎగబడతారు.

"మొక్కజొన్న పొత్తులు సార్. వేడి వేడి పొత్తులుసార్ ఇమ్మంటారా?''

ఆలోచనలు చెదిరిపోయాయి. మొక్కజొన్న పొత్తుల మీద దృష్టిపడింది. పొడుగ్గా నిగనిగ లాడుతున్నాయవి. దారి పొడుగునా ఒకోగింజ వొలుచుకుతిన్నొచ్చు. మంచి కాలక్షేపం, కొందా మనిపించింది. "ఒకటి ఇవ్వమన్నాను. మంచిదిఏరి ఒకటి తీసియిచ్చాడు. డబ్బులకని చెయ్యి సాచాడు. లోపలకజేబులోంచి తీస్తున్నాను. లోపలికి దిగిపోన్నాయేమో తొందరగా చేతికి అందడంలేదు.

"ఏయ్ ఏమిటది.... అలా మీద పడతావేం. కాస్త దూరంగా వుండలేవూ. ఆయన డబ్బులు యివ్వకుండా పారిపోడులే.''

కసురుకుంటున్నట్టు అంటున్న నా పక్కాయన మాటలకి ఆ మొక్కజొన్న పొత్తుల కుర్రాడు బిత్తరపోయి దూరంగా జరిగి నుంచున్నాడు. ఒంటిమీద మాసిన చెడ్డీతప్ప మరింకేం లేని ఆ నల్లటికుర్రాడి తెల్లటి కళ్ళల్లో మహాపరాధం జరిగిపోయి నంత దిగులు ఆవరించుకునివుంది.

అలా ఆ కుర్రాణ్ని బెదరగొట్టేసిన నా పక్కాయన్ని చూస్తే నాకు మహా చిరాకేసింది. అసలు ఆయన యింట్లో పిల్లల్ని కూడా అలానే కసురుకొని ఎప్పుడూ చిరచిర లాడుతాడో లేక మట్టి కొట్టుకుపోయిన ఆ కుర్రాడివొంటిదుమ్ము తనబట్టలకు అంటుకుపోతుందన్న చిరాకో మరి. ఏమయినా అంత అమాయకమైన ఆ పదేళ్ల కుర్రాడ్ని అలా కసురుకోవడం నాకు నచ్చలేదు.

డబ్బులు యిచ్చేశాను. పుచ్చుకొని వెళ్ళిపోయాడు.

కాస్సేపట్లో బస్సుకూడా కదిలింది. తీరిగ్గా కిటికీ అద్దానికి జారబడి బయటికి చూస్తూ ఒక్కొక్క గింజే వొలుచుకు


మీరు మా పట్టణాలకు
వస్తున్నారా?
వచ్చినప్పుడు మా షోరూములు
సందర్శించడం మరువకండి!
మీకు కావలసిన పుస్తకాలన్నీ
మావద్ద లభిస్తాయి!
నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2 గుంటూరు-2




తింటున్నాను. ఎంత మెల్లగ తిన్నా గంట పట్టింది. కడుపు నిండిపోయింది మరో పెద్ద వూళ్లో బస్సు ఆగినప్పుడు కాఫీ తాగొచ్చాను. వస్తూవస్తూ ఇలస్ట్రేటెడ్ వీక్లీ కొనుక్కొచ్చాను. కాస్సేపు తిరగేసి దాన్ని పక్కన పెట్టాను. బస్సుకదలాక కుదుపుల్లో చదవడం కష్టంగా వుంది

"ఎక్కడికి వెళ్తున్నారు "

ఇటు తిరిగాను. నన్నే పక్కాయన అడుగుతున్నాడు.

"హైదరాబాదుకండి.''

"బెజవాడ అవతలనుంచి వస్తున్నట్టున్నారు?"

"అవునండి, బందరు నుంచి వస్తున్నాను.''

"హైదరాబాదులో ఎక్కడికివెళ్లాలి?''

"చిక్కడపల్లి వెళ్లాలండి. అక్కడ మా బాబాయిగారు ఉన్నారు.'

ఆయన ఓ నిమిషంఆగి "ఏదండీ ఆ వీక్లీ. ఓ సారి చూసిస్తాను'' అంటూ చెయ్యి సాచాడు.

ఇందుకన్నమాట ఆయన పలకరించినది! బోరుకొట్టి కాలక్షేపానికి పలకరించాదేమో అనుకున్నాను. లేకపోతే యింత అభిమానమా నా మీద?

అతనికి పుస్తకం అందిచ్చాను

గంటతర్వాత దాన్ని తిరిగి యిచ్చేస్తూ "ఏం చేస్తున్నారు ఉద్యోగమా?'' అంటూ ప్రశ్నించాడాయన.

అవునంటూ తలూపాను. ఆ తర్వాత చాలా ప్రశ్నలూ ఉద్యోగ విషయాలూ స్వస్థలం - చాలా విషయాలు దొర్లిపోయాయి. ఒకచోట ఆయనఆశ్చర్యంగా "ఏమిటి?....మీ పేరు:'' అంటూ అడిగాడు.

పేరు చెప్పాను.

"ఓహో!మీరా....భలేచిత్రంగా కలుసుకున్నాం సుమండీ? నన్ను మీరు గుర్తుపట్టలేదేమో.... నేను -వెంకటేశ్వర్రావుని ....సూరిబాబుగారి అల్లుడ్ని....చందనం మా.......''

"మీరటండీ. గుర్తుపట్టలేకపోయాను. ఎప్పుడో పెళ్లిలో పెళ్ళిపీటల మీద చూశాను. ఆరేడేళ్ళు అయ్యిందేమోకదూ! మీరు యిప్పుడు రామచంద్రాపురం హెవీ ఎలక్ట్రికల్స్‌లోనేనా పని చేస్తూంట చందనంగారు బావున్నారా?"

"బాగానే వుంది అప్పుడప్పుడు మీ గురించీ చెపుతుంటుంది.''

యిద్దరమూ కబుర్లలో పడ్డాం. సంసార విషయాలు ఉద్యోగ విషయాలు-ఇవే ఏది మాట్లాడినా ఒక పరిధికి మించి అవతలికి పోవడంలేదు సంభాషణ. ఏ విషయం మొదలెట్టినా కాస్సేపటిలోనే ఆగిపోతుంది: మా ఇద్దరిమధ్యా ప్రత్యక్ష పరిచయం లేకపోవడంవల్లా యిద్దరి అభిరుచుల మధ్యా సామ్యం లేకపోవడంవల్లా ఓ అర్ధగంట గడిచేసరికి మరింకేం మాటాడుకోవాలో మాకే తెలీలేదు. అప్పుడప్పుడు ఒకోమాట ఒకో పలుకు—అలా గడుస్తోంది.

సూర్యాపేటలో బస్సు ఆగినప్పుడు ఆయనే కాఫీ ఆఫర్‌చేశాడు. తాగొచ్చిన తర్వాత అతను మళ్లీ యిలస్ట్రేటెడ్ వీక్లీ తీని చదువుతూ కూచున్నాడు. నేను ఆలోచనల్లోకి జారుకున్నాను.

చందనం:

చందనం అప్పుడు సూరిబాబుగారి అమ్మాయి మాత్రమే.

"యిదిగో చందనం! నువ్వు కాస్సేపు అలా వుండు. నువ్వు తలదూరిస్తే యీ పని అయినట్టే'' అనేంతదగ్గర అప్పుడు.

యిప్పుడు "చందనంగారు బావున్నారా?'' అని అడిగేంతదూరం.

సూరిబాబుగారు మా అందరికీ గురువు లాంటివారు. వృత్తిరీత్యా లాయర్ అయినా మంచి కార్యకర్తగానే సుపరిచితులు. సభలు సమావేశాలు ఊరేగింపులు ఉద్యమాలు ఆయనకు ఊపిరి. యెలక్షన్లు వస్తే యింక ఆయన యిల్లే మర్చిపోయేవారు. మాలాటి యువకుల్నందర్నీ కూడగట్టుకుని తరచు ఏవేవో కార్యక్రమాలు జరిపిస్తుంటారాయన. అందరి

# RAO BROTHERS (REGD) GUNTUR—3.

## OUR PUBEICATIONS

### B. A, B. Sc. GrouP Texts

1. B. Sc. Botany Vol I (Seed Plants) Ks. 3-00
2. B. Sc. Botany Vol II (Spore Plants) Rs. 3-00
3. B. Sc. Botany (Algae) Rs. 3-00
4. B. Sc. Botany (without Algae) Rs. 5-00
by Dr. C. Venkata Rao. M. Sc., D. Sc. Ph. D.
5. Plant Physilogy and Biochemistry by M. Sathyanarayana Rao, M. Sc., Rs, 1 -00
6. B. Sc. Practical Physics by C. V. Prasada Rao. Rs. 6-50
7. Practical Physics (in three Volumes separately) Vol. I Rs. 1-50; Vol. II Rs. 2-00; Vol. III Rs. 3-00 by C. V. Prasada Rao, M. Sc.,
8. Vector Analysis by K. Lakshminarayana. Rs. 4-50
9. B. A. and B. Sc. Trigonometry by K. Lakshminarayana. Rs. 3-00

### B. A. Group Guides

1, Modern Europe by S. Sundaram. Rs. -00
2. Money, Banking, International Trade & Public Finance. by J. Parabrahmam & A. Venkateswarlu Rs. 6-50
3. Theory and Practice of Banking by J. parabrahmam & A. Venkateswarlu Rs. 5-00
4. Rural and Industrial Economics. by J. Parabrahmam & A Venkteswarlu Rs. 6-50
5, Indian Economics by J. Parabrahmam " A. Venkateswarlu Rs. 6 50
6. Economics Problem of India by J. Parabrahmam "A. Venkateswarlu Rs. 6-50
7. Politics (Theory, Organisation and Modern Govts.) py A. Pullaiah. Rs. 7-00
8. Modern Governments, by A. Pullaiah. Rs. 4-00
9. Public Adminstration by A. Pullaiah Rs 5-00
10. Indian History Vol. I (Ancient Period) Rs. 3-75
11. Indian Hisrory Vol. II (Medieval Period) Rs. 3-50
12. Indlan History Vol. III (Medieval Period) Rs. 3-50 by V. T. Veeram Raju.

### B. Com Group Guides

1. Business Organisation by C. Subrahmanyam Rs. 7 00
2. General Economics by G. Subrahmanyam Rs. 6 50
3. Law and Practice of Banking by J. Parabrahmam Rs. 2 00
4. Industrial Development of India by J. Parabrahman & P. Venkteswara Rao Rs. 3 50
5. Auditing by J. Parabrahmam & P. Venkteswara Rao Rs. 3-50
6. Cost Accounts by J. Parabrahmam Rs. 5-00
7. Secretarial Practice by S. Butcheswara Rao & V. Upendra Rao Rs. 3-50.

### B. Sc. Gruop Guides

1. properties of Matter Rs. 3-00
2. Properties of Matter and Magnetism Rs. 4 50
3. Heat Rs. 3-75
4. Sound (by C. N. Prasada Rao) Rs. 2 50
5. B. Sc. Botany Vol. (Morphology, Histology, Algae) Rs, 6 75
6. B. Sc. Botany Vol. (Fungi, Crop Botany) Rs. 3 25
7. B. Sc. Botany Vol. III (Bryophyta, Pteridophyta, Cymnosperms, Embryology, Physiology, Ecology, Evolution and Genetics) Rs. 10-00
8, B. Sc. Botany Vol, IV (Taxoromy). Rs. 4-00
9. B. Sc. Zoology Vol, I by A. Anjaneyulu. Rs. 5-00

Two Years Intermediate Group Guides are also available.

RAO BROTHERS, (Regd.) GUNTUR—3.

కన్నా నాకే ఆ యింట్లో ఎక్కువ చనువు వుండేది.

"శంకరం! సమయాని కొచ్చావు. పనుంది నాతోపాటు బయలుదేరు. యింటి కెళ్ళి భోంచేసి వచ్చేంత సమయంలేదు. యిక్కడ తినేసెయ్యి." సూరిబాబుగారు అనేవారు. మొదట్లో మూడునాలుగు సార్లు మొహమాట పడినా తరచుగా యిలాటి సంఘటనలు ఎదురవుతూ వుండడంవల్ల అక్కడే భోంచేసేవాడిని. అందుకే ఆ యింట్లో చనువు యెక్కువ. చందనం కూడా తండ్రిలాగే చనువుగా మెసిలేది.

"ఏమండోయ్ శంకరంగారూ! మీరు మొన్నటి మీటింగులో బ్రహ్మాండంగా మాట్లాడారట నాన్నగారు చెప్పారు లెండి. మరి నాకు మంచిపార్టీ యివ్వాలి. సగం పాయింట్స్ నేను చెప్పాను కదా ఏమంటారు! ఇస్తున్నారా....అలాగే దాంతోపాటు సినిమా కూడాను" అనేది చందనం.

"ఓ తప్పకుండా యిస్తా" అనేవాడ్ని.

అంతే. ఆమె యెప్పుడూ అడగనూలేదు-నేను ఇవ్వనూలేదు. ఇది ఏ మద్రాసో హైదరాబాదో కాదని మా ఇద్దరికీ తెలుసు.

చందనం ప్రభావం నా ఆలోచనలమీద కూడా పడుతుండేది. ఓసారి ఓ రచయిత మిత్రుడ్ని చూసి నాకూ కథలు రాయాలని పించింది. అరడజను కథలు రాశాను. ఓ కథ స్థానికంగా వచ్చే ఓ చిన్న పత్రికలో అచ్చయ్యింది కూడా. ఆ కథ చందనం చదివి "ఏం కథండీ యిది అర్థం పర్థంలేని యీ ప్రేమలూ త్యాగాలూ పెట్టి కథ రాయకపోతే నేం. సామాజిక చైతన్యం వుండాలండీ!

"శంకరంగారూ! సాహిత్యానికి సాంఘిక ప్రయోజనం విధిగా ఉండి తీరాలి. మీ చుట్టూ యెన్నిసమస్యలులేవు. పొద్దున్న లేస్తే పేపరుమిల్లు కూలీలనీ అల్యూమినియం వర్కర్సనీ వాళ్ళనీ వీళ్ళనీ కార్మిక సోదరుల మధ్యే తిరుగుతుంటారు కదా. వాళ్ళసమస్యల్ని తీసుకుని రాయకూడదటండీ. పెట్టుబడిదారుల గుత్తాధిపత్యం. శ్రమజీవులపాట్లు యెన్ని లేవు రాయాలంటే ఏమంటారు! వాటివల్ల కొంతమేరైనా జరుగుతుంది! అవునా వీటివల్ల ఏం ప్రయోజనంఉంది చెప్పండి. ఇలాటికథలు రాసేకన్న చేతులు ముడుచుకుని కూర్చోడం మంచిది" అ తర్వాత మళ్ళీ నేను కథలు ముట్టుకోలేదు.

చందనం చాలా తెలివైనది. కాలేజీలో బి ఎస్సీ చదువుతోంది. ఆ చదువుకన్న తండ్రిదగ్గర ఆమె పొందిన శిక్షణే ఆమెకు విశేషమైనజ్ఞానాన్నిచ్చింది. ఆవిడేకాదు. ఆ యింటిలో అందరూ అంతే. వాళ్ళన్నయ్యకూడా చాలా అభ్యుదయ భావాలున్న వ్యక్తి. విశాఖలో లా చదువుతున్నాడు. సెలవల్లో వచ్చినప్పుడు మాతోపాటు అన్ని కార్యక్రమాల్లోనూ పాల్గొనేవాడు.

చందనం అంటే మొదటినుంచీ నాకు అభిమానమే. -ఆమె తెలివితేటలు -ఆమె ఆలోచనలు-ఆమె చొరవ నాకు చాలా నచ్చాయి. ఒకొక్కప్పుడు నాకు అనిపించేది-అభిప్రాయాల్లో యింత సామ్యం వుండి యింత సన్నిహితంగా వచ్చిన ఈ అమ్మాయిని పెళ్ళాడితే బావుండునుకదాని. ఆమెను ప్రేమిస్తున్నాననీ నాకు తెలియకుండానే ఆమెపట్ల ఆరాధన నాలో పెరిగిందనీ నే ననుకోను ఆమె నాకు నచ్చింది. పెళ్ళి చేసుకుంటే బావుండు ననిపించింది. అలాటి అవకాశం ఏమాత్రం వచ్చినా వదిలి పెట్టగూడదనుకున్నాను సమయం వచ్చినప్పుడు చెప్పాలనుకున్నాను. అప్పట్లో నాకు ఉద్యోగం లేదు. రాజకీయాల్లో పడి చదువు వెనకబడి అత్తెసరు మార్కులతో బి. ఏ పాసు అయ్యాను. పైకి చదవాలనుకుంటే మార్కులు బాగారాక సీటు రాలేదు. ఉద్యోగాన్వేషణలో వున్నాను.

ఒకసారి ఓ యింటర్వ్యూకని వైజాగ్ వెళ్ళి వచ్చాను. ఇంటర్వ్యూ హడావుడిలో ఓ పదిహేను రోజులపాటు సూరిబాబు గారింటికి వెళ్ళలేను. ఆ తర్వాత వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు తెలిసింది. ఫిజిక్స్ రిసర్చి స్టూడెంటట. వచ్చి చూసుకుని వెళ్ళారట.

సూరిబాబుగారు యీ విషయం చెప్తున్నప్పుడు మామూలుగానే ఆలకించినా ఆ తర్వాత యింటికి వెళ్ళి ఆలోచించినప్పుడు మనసు సన్నగా మూలిగింది. సూరిబాబుగారు ఎంత అభ్యుదయ భావాలున్న వారైనా తన కూతుర్ని తీసుకొచ్చి నాలాటి ఏ వుద్యోగమూ సద్యోగమూలేని అతి సామాన్యుడికిచ్చి పెళ్ళిచేస్తారని నేను ఏనాడూ భ్రమపడలేదు. ఈలోగా ఏదైనా మంచి ఉద్యోగం దొరికితే నేనే ఆమెను కదిపి చూచాయగా ఆమె మనసు తెలుసుకుందామనుకున్నాను. కాని ఆ అవకాశం రాలేదు.

వారం రోజుల తర్వాత ఆ సంబంధం కుదరలేదని తెలిసినప్పుడు మనసులో ఏమూలో ఆశ చిన్నగా మినుకు మంది. కొద్దిగా సంతోషం కూడా కలిగింది. నెల రోజుల పాటు ఉద్యోగం గురించి గట్టి ప్రయత్నాలే చేశాను కాని లాభం లేక పోయింది. ఎక్కడా వచ్చేజాడ కనిపించ లేదు.

చందనానికి మరో సంబంధం చూస్తున్నారు. సూరిబాబుగారే ఓ రోజు ఓ మధ్యవర్తితో ఏలూరులో ఫలానా వాళ్ళబ్బాయి ఉన్నాడనీ డాక్టరు పూర్తిచేసి యీమధ్యే స్వంత డిస్పెన్సరీ పెట్టుకున్నాడనీ ఆ సంబంధం చూసి పెట్టమనీ చెప్తునప్పుడు నేను అక్కడే వున్నాను. అప్పుడే నన్ను నేను తెలుసుకున్నాను ఎంత యిరుకు మార్గంలోకి లాక్కెళ్ళారో నాకు అర్థమైంది.

కొద్దిరోజులుగా చందనంతో మాట్లాడ

డానికి అదోలా వుండేది. ఇప్పుడు మళ్ళీ పూర్వంలా హాయిగా స్వేచ్ఛగా మాట్లాడ గలుగుతున్నాను ఆమెకు ఆ డాక్టరు సంబంధం కూడా తప్పిపోయి చివరకు ఓ సంబంధం ఖాయపడింది. ఆయన ఇంజనీరు. హైదరాబాదు అవతల రామచంద్రాపురంలో పనిచేస్తున్నాడు. చందనం బిఏస్సీ పరీక్షలు రాసిన వెంటనే పెళ్ళి జరిపించేశారు. పెళ్ళైన తర్వాత కొంత కాలం పాటు ఉత్తరాలురాస్తు వుండేది.

పెళ్ళయి వెళ్ళి ఓ అయిదారు నెలల తర్వాత చందనం పుట్టింటికి వచ్చినప్పుడు చూశాను. అప్పటికి నాకు యింకా ఉద్యోగం దొరకలేదు. ఇంకా నేను ఆ ప్రయత్నాల్లోనే వున్నానని విని "పోనీ హైదరాబాదు వస్తారా. ఆయనతో చెప్తాము ఎక్కడయినా చూసి పెట్టమని" అంది. అంత దూరం వెళ్ళడం యిష్టం లేక మాట్లాడకూరుకున్నాను.

ఆ తర్వాత నాలుగు నెలలకు కాకినాడలో టెంపరరీగా ఓ ఉద్యోగం దొరికింది. రెండేళ్ళు చేసాక చివరకు బందర్లో యీ ఎల్.ఐ.సీ ఉద్యోగం వచ్చింది. ఆ తర్వాత భార్యకూడా.

"దగ్గరపడ్డట్టున్నాం...అది గో ట్రాన్స్‌మిషన్ టవర్స్‌కూడా కనబడుతున్నాయి!

చందనం భర్త వెంకటేశ్వరరావు నా ఆలోచనలన్నీ తరిమేశాడు.


ఆలోచనల్లోంచి తేరుకుని చూశాను, దూరంగా టవర్ కనిపిస్తోంది.

"మరయితే మీరు మా యింటికి ఎప్పుడొస్తారు? రేపు మీకు కుదరదేమో ఎల్లుండి రండి, అడ్రసు యిస్తాను" అంటూ చిన్న కాగితం తీసి అడ్రసు రాసిచ్చాడు,

మరో అర్థగంటలో బస్ స్టాప్ వచ్చేసింది. రిక్షా చేయించుకుని వెళ్ళిపోయే ముందు "చందనంగారిని అడిగినట్లు


A1 SHAKTI CATTLE FEED

ఎ-1-శక్తి పశుగ్రాసం
తక్కువ ఖరీదుకు ఎక్కువ
పాలనిచ్చుటకు శ్రేష్టమైనవి



పశువుల యజమానులు "శక్తి" ద్వారా మీ పాడి పంటను అభివృద్ధి చేయండి. అత్యధిక ప్రొటీన్ గల 'ఏ1-' శక్తి పశుగ్రాసం, లక్ష్మీ స్టార్చ్ లిమిటెడ్ హైదరాబాద్ వారి పశుగ్రాసం విభాగం వారిచే తయారుచేయబడింది. దీనిలో ఏ అండ్ డి విటమినులు గలవు. వీటిలో అవయవ నిర్మాణానికి అవసరమైన కార్బొహైడ్రేట్స్ వున్నవి. నిపుణులైన పశువుల డాక్టర్ల పర్యవేక్షణతో తయారు చేయబడుచున్నవి. "ఏ-1 శక్తి" పశుగ్రాసం నిర్ణీతమైన పాళ్ళలో క్రమంగా వాడే యెడల పాల నాణ్యతయేగాక ఎక్కువ పాలు కూడా పొందవచ్చును.

తయారుచేసి మార్కెట్ చేసినవారు పశుగ్రాస విభాగం,

లక్ష్మి స్టార్చ్ లిమిటెడ్

నాచారం, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా హైదరాబాద్-39. ఫోన్: 71361

బ్రాంచి: సూరిభవన్. సత్యనారాయణపురం, విజయవాడ-3 ఫోన్: 7955

చెప్పండి. వీలుచూసుకుని తప్పకుండా వస్తాలెండి'' అని చెప్పి బయలుదేరాను.

ఆ మర్నాడూ ఆ తర్వాత రోజుకూడా నాకు తీరిక చిక్కలేదు. మరో రోజున పనేం లేకపోయినా మర్నాడు ఎలాగూ ఆదివారమేకదా ఆయన కూడా యింట్లోనే వుంటాడు ఆరోజు వెళొచ్చులే అని ఆగిపోయాను.

ఆదివారం ఉదయంనే వెళ్ళేసరికి ఆయన యింట్లోనే వున్నాడు. ఆయన కంఠం వీధిలోకే వినిపిస్తోంది. ఎవరినో చెడామడా తిట్టేస్తున్నాడు. అలాటి పరిస్థితిలో నేను లోపలి వెళ్ళడం బావుండదని కాస్సేపు మెట్లదగ్గరే తచ్చాడానుగాని ఆయనే చూసి ''రండి. రండి. అక్కడే వుండిపోయారేమిటి'' అన్నాడు. లోపలికి వెళ్ళి చందనాన్ని కేకెసి వచ్చి ''ఇంకా నుంచున్నావేం. వెళ్లు, బైటికి తగలడు. ఆ రమాపతిగారి యింటి కెళ్ళి నేను రావడంలేదని చెప్పి వాళ్ళను వెళ్ళిపోమను'' అన్నాడు.

గతుక్కుమన్నాను నేను ఆ మాటలు నన్ను కాదనీ. ఆగదిలో బిక్క మొహం వేసుకుని చేతులు కట్టుకుని నిల్చున్న చింపిరి తల పనిపిల్లననీ నాకు తెలుసు. కాని ఆ మాటల్లో. నేను రావడం వల్ల తను ఎక్కడికో వెళ్ళాలనుకున్న ప్రోగ్రాంకాస్తా ఆగిపోయిందన్న విసుగు లేదుకదా అనిపించింది.

చందనం వచ్చింది. వస్తూనే ''విన్నా మొన్నా మీరు వస్తారేమోనని ఎదురు చూసాం. రాకపోతే మర్చిపోయారేమో అనుకున్నాను. బస్సులో మీరు కలవక పోతే మేం అసలు మీకు గుర్తుండే వాళ్ళమా -నిజం చెప్పండి'' అంది.

ఆమె చెప్పింది నిజమేగాని నిజమని ఒప్పుకోలేదు నేను. నిజం చెప్పకుండా విషయం దాటేస్తూ ''చాల దూరమండీ మీ యిల్లు. ఒకవూరికి వెళ్ళినట్టే సిటీలోకి రావాలంటే మీకు యిబ్బందే'' అన్నాను.

''స్కూటర్ వుంది గనక ఫరవాలేదు. అయినా తరచుగా సిటీలోకి రాము. పిల్లలతో బయలుదేరేప్పుడు కాస్త యిబ్బంది అనుకోండి అయినా ఎవరో ఒకరు లిఫ్ట్ యిస్తుంటారు - కార్లున్న ఫ్రండ్స్ వున్నారులెండి. ఫరవాలేదు'' అన్నాడు ఆయన.

చందనం కుశల ప్రశ్నలు వేస్తోంది- సంసారం, పిల్లలు. అత్తవారింటి విషయాలు-అన్నీ ఆడాళ్ళ ప్రశ్నలే. చందనం భర్త ఆరోజు బస్సులో కలిసినప్పటి మా సంభాషణ వేరు ఈ సంభాషణ వేరు.

మాట్లాడుతూ మాట్లాడుతూ యిప్పుడే వస్తానని లోపలికి వెళ్ళి కాఫీ కాచి పట్టుకొచ్చింది చందనం. గంటకు పైగానే కబుర్లు చెప్పుకుంటూ వుండిపోయాం. ఆడుకోడానికి వెళ్ళిన పిల్లలు వచ్చారు ఓ అమ్మాయి. అబ్బాయి అమ్మాయి ఆమె పోలికే.

మరో గంట కూచుని వచ్చేద్దామని లేవబోయానుగాని చందనం వెళ్ళనిచ్చింది కాదు. ''ఇంత దూరం వచ్చి భోజనం చెయ్యకుండా ఏం వెళ్తారు కూచోండి భోంచేసి వెళ్దురుగాని'' అంది నేను ఎన్ని సాకులు చెప్పినా వీల్లేకపోయింది'

''మీరు మాట్లాడుకుంటుండండి. వంట చేసొస్తాను'' అని ఆమె వెళ్ళిపోయింది. చందనం భర్తకీ నాకూ ఆట్టే సంభాషణ సాగలేదు. పొడిపొడిగా నడుస్తోంది. అంతలోకే ఆయన మిత్రుడు గాబోలు ఒకాయన వస్తే వాళ్ళిద్దరూ మాట్లాడుకొంటున్నారు. నన్ను ఊరికే పరిచయం చేసి మళ్ళీ వాళ్ళ సంభాషణలో వాళ్ళు వుండి పోయారు. వాళ్ళేదో స్కూటర్ గురించి మాట్లాడు కుంటున్నారు.

''...వాడు మొన్న మనం వెళ్ళి నప్పుడు పెద్దగా రిపేరేం లేదండి....కాస్త దెబ్బతింది. సరిచేస్తాలెండి అన్నాడు. నిన్న సాయంకాలం వెళ్తే యాభై రూపాయలు ఛార్జిచేశాడు. వీడి కన్న ఆగేరేజీలో పెట్టుకున్నాడు చూడండి హుస్సేన్-ఆడే నయం'' అన్నాడు ఆయన మిత్రుడు.

''వాడూ అలాటివాడేనండీ దొంగ వెధవ, అసలు వీళ్ళంతా యింతే. వెధవలకి అందుకే ఎంత కష్టపడ్డా ఆ అడుక్కు తినే బ్రతుకు తప్పదు'' అన్నాడు చందనం భర్త.

సంభాషణ అలా కొనసాగుతూనే వుంది. ఆవచ్చినాయన కంఠం చాలా పెద్దది, రూపాయినాణ్యాలు గలగల్లాడినట్లు మొగుతోంది. కాని నాకు అదేమీ వినిపించడంలేదు. చందనమే నా కళ్ళల్లో కదులుతోంది. పాపం! చందనం యిలాటి భర్తతో ఎలా నెట్టుకొస్తోందో? ఆమె ఆలోచనలకి అతని ఆలోచనలకి ఉత్తర దక్షిణ ధృవాలంత తేడావుంది. పేదవాళ్ళ సమస్యలే తన సమస్యలుగా భావించి బాధపడే చందనానికి వాళ్ళను చూస్తేనే అసహ్యించుకొనే చందనం భర్తకీ మధ్య ఒకరి దగ్గరికి కొకరు దాటి రాలేనంత లోతైన అగాధంవుంది. చిన్నప్పటివించి ఒకరకమైన వాతావరణంలో పెరిగి ఆ రకమైన ఆలోచనల్లనే నరనరానా జీర్ణించుకున్న ఆమె యీ కొత్త వాతావరణంలో ఊపిరి సలపక ఎంతగా గిలగిల్లాడి పోతోందో పాపం. క్షణక్షణం అతని ప్రవర్తన ముల్లులా గుచ్చుకొంటుంటే ఎలా భరిస్తోందోకదా. ఆమె మనసు నిండా ఎన్ని తూట్లో? ముళ్ళగాయాలతో మనసంతా చింకిపేలికలా అయిపోయి వుండాలి. ఆమె నవ్వుతూ తుళ్ళుతూ మాట్లాడినా ఆ వెనక విషాదమే నిండి వుంటుంది.

''వస్తానండీ. మళ్ళీ కలుసుకుందాం'' అంటూ ఆ స్కూటర్ అతను దగ్గరకొచ్చి షేక్‌హాండ్ చేసి వెళ్ళిపోయాడు.

చందనం భర్త గేటువరకూ వెళ్ళాడు. నేను కూడా వెళ్ళబోతూ ఆగి పోయాను. వంటింట్లోంచి చందనం కం ఠం కంచు గంటలా వినిపిస్తోంది.

"ఇందాకనగా పంపిస్తే ఇప్పుడటే రావడం. పోతులా తిరగడం తెలుసుకాని పని చేయడం తెలీదేం రోజూ మాతో పాటు కాఫీ టిఫిను పడుతునా యి కదూ ఒళ్ళు కొవ్వెక్కి పనిమీద మనసు నిలవ దంలేదేమో. పీకూ నాజూకు చేసిందే. ఇటున్న యీనెపుల్లి అటియ్య నికికూడా బద్ధకం బలిసిపోయింది. ఏమిలా బెల్లం కొట్టిన రాయిలా మంచున్నావ్ సంచిపట్టు కెళ్ళి యాదయ్య దగ్గర కాయగూరలు పట్టు కురా ఇదిగో యీ చీటీలో రాసాను. తీసు కెళ్ళి చూపించు బైట పెత్తనాలు చెలా యించక తొందరగా తగలడు" అంటూ విసుక్కుంటూ బైటికొచ్చి నన్ను చూసి ఆగిపోయింది.

చందనం అలా మాట్లాడడం ఆశ్చ ర్యంగానే వుంది. పని వాళ్ళ మీద పెత్తనం చెలాయించే ధోరణితో ఇంతకు ముందెప్పుడూ ఆమె మాట్లాడగా చూడ లేదు. బహుశా చందనం మాటల్లో కోప మేగాని అసహ్యం లేక పోవచ్చు పని తొందరగా చెయ్యలేదన్న కోపం తప్ప పసిపిల్లమీద చిన్నచూపు కాకపోవచ్చు.

కాని నేను అక్కడ వుండగానే జరి గిన మరో సంఘటన నన్ను నిర్విణ్ణున్ని చేసింది. నా అభిప్రాయాల్ని తారుమారు చేసింది.


భోంచేసిం తర్వాత సిగరెట్టు కాలుద్దా మని వీధి అరుగు మీదకి వచ్చాను. చందనం పిల్లలూ, మరో ముగ్గురు పిల్లలూ అరుగు మీద రైలాట ఆడు కుంటున్నారు. వాళ్ళ మాటలూ, వాళ్ళ చేతలూ సరదాగా వున్నాయి. వాళ్ళ వైపు చూడకుండా సిగరెట్టు కాల్చుకోడంలో మునిగిపోయినట్టు నటిస్తూ వాళ్ళ మాటలు వింటున్నాను.

అంతలోనే చందనం హడావిడిగా వచ్చింది. ఆమెను చూస్తూనే బైటపిల్లలు ముగ్గురూ గేటు తీసుకుని పారిపోయారు.

"ఏరా రఘూ! ఆ పిల్లల్తో ఆడొద్దని చెప్పానా. చదువూ సంధ్యా లేకుండా వాళ్ళ లాగే తయారవు దామనుకుంటు న్నావా ఈ సారి మళ్ళీ వాళ్ళతో అడ్డం చూసానో వీపు చీరేస్తాను. జాగ్రత్త" అని కసురుకుని అక్కడే వున్న నన్ను చూసి —

"వీళ్ళతో వేగలేక చస్తున్నా నను కోండి. వద్దన్నపనే చేస్తారు. పక్క వాళ్ళింటికి పోయి ఆడుకోగూడదూ. ఎదు రింటి పిల్లలే గావాలి వీళ్ళకి ఈ కొంప


*Hearty Diwali Greetings*




**Madras Enamel Works Ltd.**

Manufacturers of Vitreous Enamal Sign Boards & Wares

65, SYDENHAMS ROAD,

MADRAS-3.




ఒకటి యిలా తగలబడింది. క్వార్టర్సు మార్చేసుకున్నా బావున్ను' అంది.

నాకేం అర్థం కాలేదు ఆ తర్వాత వాళ్ళ రఘుని పిలిచి అడిగాను. పక్కింటి సునంద, రమేష్‌ల నాన్నగారు ఇంజనీరు ఎదురింటి రమణ నాన్నగారు గుమాస్తా. ఓసారి బైటికి వచ్చి చూస్తే ఆ తేడా స్పష్టంగా తెలిసింది. రోడ్డు యివతల వుంటున్న యిళ్ళన్నీ ఒక తరహావి అవతల వుంటున్నవి మరో తరహావి.

చందాన్ని యిలా నేనెప్పుడూ ఊహించ లేదు. సూరిబాబుగారి శిక్షణలో పెరిగిన చందనం. ఆయన భావాన్ని పుణికి పుచ్చుకున్న చందనం యిలా మాట్లాడ్డం చాలా ఆశ్చర్యంగా వుంది. ఆ విషయమే ఆమెతో అన్నాను.

ఆమె ఒక్కర్తీ వున్నప్పుడు "మీరు చాలా మారిపోయారు సుమండీ. ఊహించ లేనంత మార్పు వచ్చింది మీలో" అన్నాను.

ఆమె ఓసారి తన వాకిటికేసి చూసుకుని నవ్వేసింది.

గంటసేపు వుండి నేను వచ్చేశాను. దారిపొడుగునా నాకు ఆవిడే గుర్తుకొచ్చింది.

హైదరాబాదులో మరో మూడు రోజులు వుండి వూరదీ చూసి బందరు వెళ్ళిపోయాను. వెళ్ళిన రోజే ఆఫీసు నుంచి అలా అలా తిరిగి ఇంటికి వచ్చా చందనం దగ్గర నుంచి వుత్తరం వచ్చి వుంది.

అందులో మామూలు క్షేమ సమాచారాలు అయిపోయాక,

"...శంకరంగారూ! ఆ రోజు మీరు నేను చాలా మారిపోయానని చెప్తే వెంటనే అర్థం చేసుకోలేకపోయాను. ఈ మధ్య కాలంలో ఒళ్ళు చేయడంవల్ల అలా అన్నారేమో అనుకున్నాను. కాని ఆ రాత్రి ఆలోచిస్తోంటే మీరు ఏ వుద్దేశంతో అన్నారో అర్థమైంది. మానసికంగా నేను చాలా మారిపోయానని. వెనకటి నా ఆలోచనలకీ యిప్పటి ఆలోచనలకీ విపరీతమైన తేడా వుందని మీ ఉద్దేశం కావచ్చు.

నిజమే నేను చాలా మారిపోయాను. నేనిలా మారిపోవడం ఒకొక్కప్పుడు నా మట్టుకు నాకే ఆశ్చర్యం వేస్తూ వుంటుంది. మొదట్లో యీ మార్పు నాకే బాధ కలిగేది నాలో ఎం... గేది. తర్వాత నాకు తె... మన తత్వంలో మార్పు...

ఈ దేశంలో భర్త... తన అడుగుజాడల్లోనే... కుంటాడు. తన కన్నా భిన్న... చనలుగల భార్యను ఏ భర్తా సహి...ర లేడు. భార్య ఎప్పుడూ తనకు నీడలా ఉండాలని చెప్పి తనదే పైచేయిగా వుంచుకోవడానికి ప్రయత్నిస్తాడు. తన వ్యక్తిత్వాన్ని నిలుపుకోడానికి ప్రయత్నించే ముందు ఇన్ఫీరియారిటీ ఫీలయి. ఆమెకు అసలు అలాటి అవకాశమే యివ్వకుండా జాగ్రత్త పడుతుంటాడు. తన గొప్పతనం తన వల్లేరావాలని భార్యవల్ల రాగూడదని ఆలోచించే పాతకాలపు ఆలోచనలు మనవి. ఇది ఇక్కడి నరనరంలో జీర్ణించుకు పోయింది. ఈ వ్యవస్థలోంచి దీన్ని తొలగించి తీసేయలేనంతగా కలిసిపోయింది.

ఇలాటి పరిస్థితుల్లో నేను స్వతంత్రం యింకెలా ప్రవర్తించగలను? స్త్రీ భర్త అనురాగం దూరమై పోతుంది. కలతలు ప్రారంభమవుతాయి నా సంసారం వీధిన పడుతుంది నా జీవితమే దుఃఖమయమవుతుంది.

అందువల్ల మరో గత్యంతరం లేక నేను మారక తప్పలేదు. చిత్రమేమిటంటే నాకు తెలీకుండానే నాలో యీ మార్పు వచ్చేసింది. నేనే కాదు ఈ దేశంలో ప్రతి స్త్రీ యింతే. అంతెందుకు మీ ఆవిడ విషయమే తీసుకోండి. ఆమె మీ భిన్నమైన ఆలోచన్లు కలిగివున్నదేమో ఆలోచించండి. పెళ్ళికి పూర్వం ఆమె ఆలోచనా తీరు ఎలా వున్నా మీ ఇంట్లో అడుగు పెట్టిన తర్వాత మీ మార్గంలోనే నడుస్తున్నదో లేదో ఆలోచించండి ఆమెను నేను చూడకపోయినా ఎప్పుడూ మాటాడకపోయినా యీ విషయం మాత్రం గట్టిగా చెప్పగలను. ఆమె మీకు నీడ. ఎందుకంటే యిది భారతదేశం గనుక అలాగే నేను కూడా...."

ఉత్తరం మీద నీడ పడింది. ఇటు తిరిగాను.

మా ఆవిడ!